# ఆయుర్వేదంతో వ్యాధులకు చెక్



**మాట్లాడుతున్న తహశీల్దార్, వేదికపై మల్లెల లక్ష్మయ్య, వాసుదేవరావు తదితరులు** 01May2013

రేపల్లె, న్యూస్‌లైన్: దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వద వైద్యం సరైన మందని తహశీల్దార్ తాతా మోహనరావు తెలిపారు. మెడకల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మల్లెల రామయ్య-రాములమ్మ జ్ఞాపకార్థం స్థానిక గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో మంగళవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ఆయుర్వేద చికిత్సలు పొందేవారు తప్పనిసరిగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని కోరారు. సభలో అగ్నిమాపక అధికారి, ఆయుర్వేద వైద్యుడు మల్లెల లక్ష్మయ్య మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం మన దేశంలో పుట్టిందేనని చెప్పారు. పాశ్చాత్య దేశాల్లో ఆయుర్వేద వైద్యం ప్రాముఖ్యతను సంతరించుకున్నదన్నారు. ఆయుర్వేద వైద్యంపై అపోహలు వీడి, వినియోగించుకోవాలన్నారు. అనంతరం పలువురికి మోకాళ్ళు, కీళ్ళు, బుజాలకు సంబంధించిన ఆయుర్వేద పరీక్షలు నిర్వహించి సబ్సిడీ ధరలకు మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంసీపీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేజళ్ళ ప్రకాశరావు, సభ్యులు డాక్టర్ కె వాసుదేవరావు, డాక్టర్ ప్రభాకరరావు, గుమ్మడి రాజశేఖర్ పాల్గొన్నారు.